క్లుప్తంగా

పెద్దమ్మ తల్లికి వెండి గొడుగు బహూకరణ



ఆలయ కమిటీకి వెండి గొడుగును అందజేస్తున్న నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక హౌసింగ్ బోర్డులోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అమ్మవారికి నరసింహారెడ్డి అనే భక్తుడు మూడున్నర కిలోల వెండి గొడుగును బహూకరించాడు. దీని విలువ దాదాపు రూ.2.85 లక్షలు ఉంటుందని తెలిపారు.

బహుమతులు పంపిణీ

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రవణ్ టీం మొదటి బహుమతి గెలుచుకోగా, రెండో బహుమతి మహేంద్ర టీం గెలుచుకుంది. మొదటి బహుమతిని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరు నాగేంద్రారెడ్డి, రెండో బహుమతి ఉపసర్పంచ్ నరేంద్రరెడ్డి ఇచ్చారు. ఈ నగదు బహుమతులను సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి ప్రదానం చేశారు.

హిందూత్వం అనేది జీవన విధానం



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : హిందుత్వం అనేది జీవన విధానమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణగీతాశ్రమంలో సంక్రాంతి సందర్భంగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తుల ఆధారంగా కులాలు ఏర్పడ్డాయన్నారు. ప్రతి హిందువు బంధువు అన్న భావనతో మెలగాలన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగార్జున, దక్షిణ ప్రాంత ప్రముఖ్ మారెళ్ల మల్లిఖార్జునరావు, మార్కండేయ, వెంకటరమణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు టంగుటూరులో గడపగడపకు మన ప్రభుత్వం

రాజుపాళెం : మండలంలోని టంగుటూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ముడియం గౌతంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వస్తున్నారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

దువ్వూరులో..

దువ్వూరు : మండల పరిధిలోని చల్లబసాయపల్లె సచివాలయ పరిధిలోని పుల్లారెడ్డిపేట, సంజీవరెడ్డిపల్లె గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి సోమవారం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

అడా చైర్మన్‌కు సన్మానం

బద్వేలు అర్బన్ : అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగసాని గురుమోహన్‌ను సంక్రాంతి సందర్భంగా ఆదివారం ఆయన స్వగృహంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మాలేపాటి సునీల్‌కుమార్, మాలేపాటి సురేంద్రకుమార్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుమోహన్ రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

బోరు ఏర్పాటుకు సహకారం

బి.కోడూరు : మండలంలోని మేకవారిపల్లె గ్రామానికి చెందిన బద్వేలు మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి బావ అయిన పెద్దిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు విజయ నరసింహా రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు మేకవారిపల్లె గ్రామంలోని శ్మశానానికి సంబంధించి ఆదివారం బోరు, చేతిపంపు, మోటారు, స్నానపు గదుల నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చును వితరణగా అందజేశారు. దీనికి సంబంధించి బోరును వేయించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు అర్థరహితం

ప్రొద్దుటూరు క్రైం : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్రె శ్రీనివాసులు చేసిన ఆరోపణలు అర్థరహితమని వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్, పగిడేల దస్తగిరి, రాయపురెడ్డి అన్నారు. మార్కెట్ సమీపంలోని పెద్దమ్మ గుడిలో వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే రాచమల్లు టీడీపీ నాయకుడితో చీకటి ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఒక టీడీపీ నాయకుడు అని చెప్పిన గొర్రె శ్రీనివాసులు ఆ నాయకుడి పేరు బయట పెట్టి ఉంటే బాగుండేదని వారు అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లుపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు.

ఘనంగా పార్వేట ఉత్సవం



పార్వేట ఉత్సవంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలు



పార్వేట ఉత్సవంలో శ్రీదేవిభూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరుడు



రాజుపాళెం: టంగుటూరులో సోమేశ్వరస్వామి, మదనగోపాల స్వామి పల్లకీల ఊరేగింపు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక బొల్లవరంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీదేవిభూదేవి సమేత ప్రసన్నవేంకటేశ్వరునికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం ప్రత్యేకంగా రూపొందించిన వాహనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకరరెడ్డి, కమిటీ మెంబర్లు, ఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లలో సంక్రాంతి వేడుకలు..

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని పోలీస్‌స్టేషన్లలో ఆదివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని పోలీస్‌స్టేషన్ల ముందు అందమైన ముగ్గులను వేశారు. మామిడి ఆకులతో తోరణాలను కట్టి స్టేషన్లను అందంగా ముస్తాబు చేశారు. ఏఎస్పీ ప్రేరణాకుమార్‌తో సహా సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది సాంప్రదాయ దుస్తులను ధరించారు. సీఐలు రాజారెడ్డి, ఇబ్రహీం, నారాయణయాదవ్, యుగంధర్, ఎస్‌ఐలు సంజీవరెడ్డి, కృష్ణంరాజునాయక్, తిమోతి, రాజగోపాల్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా గ్రామోత్సవం

రాజుపాళెం : కనుమను పురస్కరించుకొని మండలంలోని టంగుటూరు గ్రామంలో సోమవారం సాయంత్రం గ్రామోత్సవం, పార్వేట మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సోమేశ్వరస్వామి ఆలయంలో నంది వాహనంపై సోమేశ్వరస్వామి, వీరభద్ర స్వామి, పార్వతీదేవి, అలాగే మదనగోపాల స్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాలస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆశీనులు చేశారు. వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ముడియం గౌతంరెడ్డి, ఆలయ చైర్మన్ గోనా వెంకటసుబ్బారెడ్డి, ఈఓ కె.రామచంద్రాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. స్వాములకు ఈఓలు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రొద్దుటూరుకు చెందిన చెక్కభజన కళాకారులు, చేసిన నృత్యాలు, పాటలు అందరిని అలరించాయి.

కనుల పండువగా పార్వేట ఉత్సవం

దువ్వూరు : మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం కనుమ పండుగ సందర్భంగా దువ్వూరు, గుడిపాడు, గొల్లపల్లె తదితర గ్రామాల్లో పార్వేట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాత దువ్వూరులోని శ్రీకోదండరామస్వామి ఆలయం నుంచి సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వాహనంలో దువ్వూరు నుంచి పుల్లారెడ్డిపేట వరకు పార్వేట ఉత్సవం నిర్వహించారు. స్వామిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని కాయకర్పూరం సమర్పించారు. వివిధ వేషధారణలో కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

వైభవం.. వెల్లాల పార్వేట మహోత్సవం

రాజుపాళెం : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాల గ్రామంలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వర స్వాముల ఆలయాల్లో పార్వేట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి, ఆలయ ఈఓ నరసయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హనుమత్ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవ, సంజీవరాయ స్వాములు, నంది వాహనంపై గంగాదేవి, పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వాములను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో గ్రామోత్సవం నిర్వహించారు. ప్రొద్దుటూరుకు చెందిన నందీశ్వర చెక్కభజన కళాకారుల బృందం చేసిన నృత్యం, పాటలు అందరిని అలరించాయి.

గొబ్బెమ్మల పండుగ

బద్వేలు అర్బన్ : స్థానిక విద్యానగర్‌లోని మహిళలు సంక్రాంతి సందర్భంగా గొబ్బెమ్మల పండుగ నిర్వహించారు. 5 రోజులుగా గొబ్బెమ్మలకు పూజలు నిర్వహించి సోమవారం ఊరేగించారు. అనంతరం గొబ్బెమ్మలను సగిలేరులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు బుర్రిరాజాయాదవ్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

అబ్బురాతివీధిలో..

స్థానిక అబ్బురాతివీధిలోని మహిళలు గొబ్బెమ్మల పండుగ నిర్వహించారు. వీధిలోని కోదండ రామాలయం, పోలేరమ్మ గుడి వద్ద సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుడి నుంచి నెల్లూరు రోడ్డులోని నాగులచెరువు వరకు అమ్మవారి విగ్రహంతో పాటు గొబ్బెమ్మలను ఊరేగింపుగా తీసుకు వచ్చారు. అనంతరం గొబ్బెమ్మలను నాగులచెరువులో నిమజ్జనం చేసి అందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ గుర్రంరత్నమ్మతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం

కాశినాయన : మండలంలోని ఆకులనారాయణపల్లె, గొంటువారిపల్లె గ్రామాల్లో సోమవారం కనుమ పండుగ సందర్భంగా చౌడేశ్వరిదేవి ఉత్సవ విగ్రహాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. నరసాపురంలో సీతారామలక్ష్మణ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. గ్రామోత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

బహుమతులు పంపిణీ

అట్లూరు : మండల పరిధిలోని కమలకూరులో కనుమ పండుగ సందర్భంగా సోమవారం కమలకూరు వర్కర్స్ టీన్స్ అనే సంస్థ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పది, ఇంటర్మీడియట్‌లలో అధిక మార్కులు సాధించిన కమలకూరు గ్రామానికి చెందిన విద్యార్థులకు, ఆయా విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సంస్థ ఆర్గనైజర్ గోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎన్‌ఆర్‌ఐలు ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బద్వేలు ఆర్టీసీ డిపో సెక్రటరీ ప్రతాప్‌యాదవ్, కమలకూరు గ్రామ సర్పంచ్ సుబ్బయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు తిరుపాల్‌రెడ్డి, ఆ సంస్థ ఆర్గనైజర్లు ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

అన్నమయ్య సంకీర్తన ఆలాపన



అన్నమయ్య సంకీర్తనలను ఆలపిస్తున్న కళాకారులు

రాజుపాళెం : మండలంలోని టంగుటూరు గ్రామంలో మదన గోపాల స్వామి ఆలయ ఆవరణలో మకర సంక్రాంతిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే అన్నమయ్య సంకీర్తనలు పాడారు. గ్రామానికి చెందిన వైద్యుడు సర్వేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

బ్రహ్మంగారిమఠం : సంక్రాంతి సంబరాలు గ్రామాల్లో మూడురోజుల పాటు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సంక్రాంతి పడుగ సందర్భంగా గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందించారు. సోమవారం కనుమ పండుగ కావడంతో గ్రామాల్లో పార్వేట, సీతారాముల గ్రామోత్సవాలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. చెంచయ్యగారిపల్లెలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు సి.నాగేశ్వర్‌రెడ్డి. ఉపసర్పంచ్ సి.కొండారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామోత్సవాలు, పార్వేట నిర్వహించారు.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న శివచంద్రారెడ్డి



బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : మండల పరిధిలోని అమృతానగర్‌లో కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని రకరకాల రంగవల్లులతో ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందచేశారు. వార్డు మెంబర్ మోషే, శ్రీను, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: రెండు సంవత్సరాల కరోనా కల్లోలం నుండి బయటపడి ఈ సంవత్సరం సంక్రాంతి పండుగను అన్ని గ్రామాల్లో ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో సంక్రాంతికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు, వంటల పోటీలు, కుర్చీలాట, నిమ్మకాయ-స్పూన్ పోటీలు, పురుషులకు ఉట్టి కొట్టడం, తాడు లాగడం, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. పిల్లలు సాంప్రదాయ వేషధారణలతో అలరించారు. కనుమ రోజు సోమవారం వీధులన్నీ రథం ముగ్గులతో కళకళలాడాయి.

బి.కోడూరు : మండలంలోని ఎం.నరసింహ్మాపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మాజీ సర్పంచ్ వై.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలను నిర్ణయించేందుకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జెడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు మొదటి



చెన్నారెడ్డిపేటలో మొదటి బహుమతి పొందిన ముగ్గు

బహుమతి రూ.2 వేలు, రెండవ బహుమతి రూ.1500, మూడవ బహుమతి రూ.1000, నాల్గవ బహుమతి రూ.750 అందజేశారు.



రాజుపాళెం: వెల్లాల గ్రామంలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపుగా వెళుతున్న దృశ్యం



సాంప్రదాయ దుస్తుల్లో ఏఎస్పీ ప్రేరణాకుమార్, సీఐలు, ఎస్‌ఐలు



ఆకులనారాయణపల్లెలో చౌడేశ్వరిదేవి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కల్యాణం

పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు : మండలంలోని చియ్యపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేవశ స్వామి సన్నిధిలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు తిరుపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, స్థానిక నాయకులు పీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కల్యాణోత్సవంలో పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణం తిలకించేందుకు చియ్యపాడు గ్రామ ప్రజలలో పాటు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య, శాంతరాజు, ఎంపీటీసీ సుబ్బరామిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెదురూరులో..



ఆశీస్సులందుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి

చాపాడు : మండలంలోని వెదురూరు గ్రామంలో శ్రీ పార్వతి సమేత సంఘమేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో గత మూడు రోజులుగా జరుగుతున్న సంక్రాంతి సంబరాలు సోమవారం కనుమ రోజుతో ఘనంగా ముగిశాయి. సంఘమేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కనుమ వేడుకల్లో హాజరైన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద స్థానిక గ్రామ నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో పండుగ ఉత్సవాలపై ముచ్చటించారు. పార్వేట ఉత్సవాల సందర్భంగా వెదురూరులో నిర్వహించిన చెక్క భజన, రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని తొగటవీర క్షత్రియ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక వసంతపేటలోని తొగటవీర క్షత్రియ కళ్యాణమండపంలో పేద తొగట కుల విద్యార్థులకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. 8 మంది విద్యార్థులకు రూ 65వేలు అందించారు. అలాగే ఓ ఇంటర్ విద్యార్థినిని సంఘం ఆధ్వర్యంలో చదివిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి చౌడం రమణ, ఉపాధ్యక్షుడు ఉమ్మడిశెట్టి చౌడయ్య, సభ్యులు చిన్నపుల్లయ్య, రామయ్య, ఉబ్బయ్య, కల్యాణ మండపం అధ్యక్షుడు బండారు రఘురామయ్య, కార్యదర్శి పల్లా శేషయ్య, గోవింద్, తులసీ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

18న డీవైఎఫ్‌ఐ కానిస్టేబుల్ నమూనా పరీక్ష

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న జిల్లాలోని వివిధ ప్రాంతాలల్లో నిర్వహించే నమూనా కానిస్టేబుల్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పలు కోచింగ్ సెంటర్లలో నమూనా కానిస్టేబుల్ పరీక్ష్స కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షను కెఎస్ లక్ష్మణరావు గారి సారథ్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బహుమతులు అందజేత

కొండాపురం : మండల పరిధిలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి పేర్లతో సంక్రాంతి సంబరాల పోటీలను వైభవంగా నిర్వహించినట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. హరినారాయణరెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులు గా ఎంపీడీఓ శ్రీనివాసులురెడ్డి, కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాదు, తాళ్ళప్రొద్దుటూరు ఎస్‌ఐ జె. రవికుమార్, ఉపమండలాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, జి. విజయ భాస్కర్ రెడ్డి, జోగాపురం ప్రతాప్‌రెడ్డి, తాళ్లప్రొద్దుటూరు సింగిల్ విండో అధ్యక్షుడు జగ్గు పుల్లన్న పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఏర్పాటు

పోరుమామిళ్ల : స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకునిగా జిల్లా అధ్యక్షుడు విజయకుమార్ పాల్గొన్నారు. మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఖాజా నాయబ్‌రసూల్, ఈశ్వరరావులను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా సుధీర్‌గౌడ్, ఆదిత్యలక్ష్మి, కోశాధికారిగా సత్యనారాయణ, సభ్యులుగా సింహరాయలు, సిద్దయ్య, విజయరావు, ప్రవీణ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా సుధీర్‌కుమార్ ఎన్నికయ్యారు.

వేలం పాట

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి చీరెల వేలంపాటను ఆదివారం సాయంత్రం ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు అందించిన చీరెలను ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా వేలం పాటను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఆదివారం సాయంత్రం ఆలయం ఆవరణంలో వేలం పాటను నిర్వహించారు. పట్టు చీరెలు సహితం అమ్మవారి పాటను రూ.100 నుంచి వేలం పాటను కొనసాగించారు. ఇలా చీరెల వేలం పాటలో వచ్చిన మొత్తంను ఆలయం అభివృద్ధి పనులకు కేటాయించారు.

ఘనంగా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ పుట్టిన రోజు వేడుక

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ ఆర్.రమేష్‌యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ సలహాదారుడు అంబటి కృష్ణారెడ్డి, యాదవ సంఘంనాయకులు బాలసుబ్బరాయుడు యాదవ్, రమణయ్య యాదవ్, గంగరాజు, వెంకటకృష్ణ, సుబ్రహ్మణ్యం, కమిటీ మెంబర్లు, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి స్కానింగ్ విభాగ ఉద్యోగులు పీర్ల సర్ఫరాజ్ నవాజ్, సురేష్, విశ్రాంత ఉద్యోగులు, పలువురు కౌన్సిలర్‌లు, వైసీపీ నాయకులు, పలు ప్రాంతాలకు చెందిన యాదవ సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. విశ్వప్రేమ వృద్ధశరణాలయంలో



వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

మాచనపల్లెకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి నరసింహా మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా, కౌన్సిలర్‌లు మురళీధర్‌రెడ్డి, మునీర్, శ్రీధర్, వైసీపీ నాయకులు, ఆశ్రమ వ్యవస్థాపకుడు రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బద్వేలు అర్బన్ : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక పోస్టాఫీసు ఆవరణలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఓపెన్ కేటగిరి షటిల్ బాడ్మింటన్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్న మహేష్, సోనీ జట్టుకు, ద్వితీయ బహుమతిని కై వసం చేసుకున్న సునీల్, వెంకటేష్ జట్టుకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపా



గెలుపొందిన విజేతలను అభినందిస్తున్న దృశ్యం

లస్వామి, సాయిక్రిష్ణ, పోస్టుమాస్టర్ ధనమ్మ, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్ పుత్తామహేష్, హెడ్ కానిస్టేబుల్ గురవయ్య, ఆర్గనైజర్లు చక్రి, చెన్నయ్య, మల్లయ్య, సునీల్, మధు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1989-1990 సంవత్సరంలో ఇక్కడ పదవ తరగతి చదివిన 100 మంది విద్యార్థుల్లో 70 మంది సోమవారం నాటి గురువులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకున్నారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తూ కళాశాల వద్దకు ప్రదర్శనగా వచ్చారు. సమ్మేళనంలో ఒకరిని ఒకరు పలరించుకొని, కుటుంబ వివరాలు తెలుసుకుంటూ, ఒకరి అనుభవాలు మరొకరితో పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. మధ్యాహ్నం అందరూ కలసి సంక్రాంతి పండుగ విందు భోజనాలు చేశారు.